క్లుప్తంగా

ఉన్ని దుస్తుల పంపిణీ



ఉన్ని దుస్తులు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

నల్లగొండ టూటౌన్ : లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని 33వ వార్డులో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం ఉన్ని దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కేవీ ప్రసాద్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చలికి వణుకుతూ రోడ్లను శుభ్రం చేస్తుండడంతో, వారికి రక్షణ కోసం క్లబ్ ఆధ్వర్యంలో ఉన్ని దుస్తులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్రి చైతన్య, క్లబ్ మహిళా ప్రెసిడెంట్ యాస సరళ, సెక్రటరీ కంభంపాటి విజయ, కోశాధికారి మామిడి పద్మ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఏఓగా మల్లేష్



మర్రిగూడ : మండల ఇన్‌చార్జ్ వ్యవసాయ అధికారిగా పి.మల్లేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రసుతం మునుగోడు మండల ఏఓగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న హేమలత అనారోగ్య కారణంగా నెల రోజులు సెలవులపై వెళ్లడంతో మల్లేష్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలను జిల్లా అధికారులు అప్పజెప్పారు.

నూతన కమిటీల ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

చిట్యాల: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం చిట్యాల మండల, మున్సిపాలిటీ కార్యవర్గాలను బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పరిటాల రవిగౌడ్, చిట్యాల పట్టణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్‌గౌడ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. చిట్యాల మండల గౌరవాధ్యక్షుడిగా పుల్లెంల కోటయ్య, అధ్యక్షుడిగా పంతగి వెంకన్నగౌడ్, ఉపాధ్యక్షులుగా గుణగంటి వెంకన్నగౌడ్, వెంగలి నర్సింహగౌడ్, ప్రధానకార్యదర్శిగా బొడ్డు శంకర్‌గౌడ్, కోశాధికారిగా అంతటి గణేశ్‌గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిట్యాల మున్సిపాలిటీ గౌరవాధ్యక్షుడిగా పొన్నం లక్ష్మయ్యగౌడ్, అధ్యక్షుడిగా ఉయ్యాల మల్లేష్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పాట్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, బత్తుల స్వామిగౌడ్, నాతి శ్రీకాంత్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా కొంపెల్లి సైదులుగౌడ్, కోశాధికారిగా వడ్డెగాని వెంకన్నగౌడ్, సహాయ కార్యదర్శిగా పంతంగి శ్రీనివాస్‌గౌడ్, సలహాదారులుగా కళ్లెం నరేందర్‌గౌడ్‌లతోపాటు మరికొందరు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శి కాసుల సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన



సింగారంలో ఓ రైతు పొలంలో తగులబెట్టిన వరికొయ్యలను పరిశీలిస్తున్న ఏఓ పద్మజ

మునుగోడు: రైతులు వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి పద్మజ సూచించారు. బుధవారం మునుగోడు మండలంలోని సింగారం గ్రామంలో పలువురు రైతుల నారుమడులతోపాటు ఇటీవల కోత కోసిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంలో ఉన్న వరికొయ్యలను తగులబెట్టవద్దని, పొలంలో దున్ని జింకు వేసుకుంటే కుళ్లిపోతుందన్నారు. అదేవిధంగా రైతులు పొలంలో కాలిబాటలు వదిలి నాటు వేయాలని సూచించారు. ఆమె వెంట ఏఈఓ నర్సింహ, రైతులు తదితరులు ఉన్నారు.

భక్తాంజనేయ స్వామి ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న మాలధారులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని తులసీనగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ఆంజనేయ స్వామి గురుస్వాములు పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మొలకల విష్ణురావు, రమాదేవి, గురుస్వాములు కత్తుల జగన్, సామ ప్రభాకర్‌రెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, కొంగరి జగన్, లింగయ్య, రవినాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు సరళ, పద్మ, పుష్పలత, జెల్లా ఇందిరా, మహేశ్వరీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం నిలబడే ప్రయాణం !

- కిక్కిరిసిపోతున్న ఆర్టీసీ బస్సులు
- నకిరేకల్ వద్ద దొరకని సీట్లు
- అవస్థలు పడుతూ ప్రయాణం
- నకిరేకల్ నుంచి హైదరాబాద్‌కు బస్సు సర్వీసులు పెంచాలని విజ్ఞప్తి



నకిరేకల్ పట్టణం నుంచి హైదరాబాద్ వైపు కిక్కిరిసి వెళ్తున్న ఆర్టీసీ బస్సు

నకిరేకల్ : నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ పట్టణం నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులకు బస్సుల్లో సీట్లు దొరకక అవస్థలు పడుతున్నారు. హైదరాబాద్‌కు నకిరేకల్ మీదుగా ప్రతి 20 నిమిషాలకు ఒక ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యంతో కిక్కిరిసి పోతున్నాయి. కొంత మంది ప్రయాణికులు బస్సులో సీటు కోసం సూర్యాపేట హైటెక్ బస్టాండ్‌కు వెళ్లి హైదరాబాద్‌కు ప్రయాణిస్తూ అధిక చార్జీల భారం మోస్తున్నారు. నకిరేకల్‌లో ఈ పరిస్థితి కొన్ని నెలలుగా నెలకొందని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

నకిరేకల్ నుంచి 10వేల మంది..

నకిరేకల్ నుంచి నిత్యం 8వేల నుంచి 10 వేల మంది హైదరాబాద్‌కు ప్రయాణిస్తుంటారు. సోమ, మంగళవారాల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. సూర్యాపేట, ఖమ్మం, భద్రాచలం, మదిర, కోదాడ తదితర డిపోల నుంచి బస్సులు ప్రతి రోజు 120 ట్రిప్పులపైనే ప్రయాణికులను తీసుకు వెళ్తుంటాయి. ఈ బస్సులన్నీ కిక్కిరిసి వస్తుండడంతో ఒక్క సీటు కూడా ఖాళీగా లేక హైదరాబాద్‌కు మూడు గంటల పాటు నిలబడే ప్రయాణించాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు.

బస్సు సర్వీసులు పెంచితేనే..

నకిరేకల్ నుంచి సరిపోను బస్సులు లేకపోవడం, ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత ప్రయాణ సౌకర్యంతో ఈ సమస్య ఏర్పడిందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. నకిరేకల్‌లో ఆర్టీసీ బస్టాండ్ ఉన్నప్పటికీ ఉదయం 8.30 గంటల ఒక్క బస్సు మాత్రమే హైదరాబాద్ వైపు వెళ్తుంది. గతంలో నకిరేకల్ పాయింట్ నుంచి హైదరాబాద్‌కు నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపో వారు ఉదయం 10గంటలకు సాయంత్రం 4గంటలకు బస్సులు నడిపేవారు.ఈ బస్సులతో ప్రయాణికులు కూర్చుని వెళ్లేవారు. ఈ బస్సు సర్వీసులు కూడా ప్రస్తుతం నడవడం లేదు. దీంతో హైదరాబాద్‌కు వెళ్లాలనుకునే దివ్యాంగులు, వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆర్టీసీ అధికారులు నకిరేకల్ ప్రాంత ప్రయాణికులు బాధలను పరిగణలోకి తీసుకుని హైదరాబాద్‌కు బస్సు సర్వీసులను పెంచాలని కోరుతున్నారు.

నిలబడే ప్రయాణిస్తున్నాం



“నకిరేకల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లాలంటే గడిచిన 10 మాసాల్లో ఏనాడు ఆర్టీసీ బస్‌లలో సీట్లు ఖాళీగా లేవు. హైదరాబాద్‌కు మూడు గంటల నిలబడే ప్రయాణం చేయక తప్పడం లేదు. నకిరేకల్‌లో బస్సు ఎక్కితే సీట్లు దొరకడం లేదని సూర్యాపేట హైటెక్ బస్టాండ్‌కు వెళ్లి హైదరాబాద్‌కు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో అధిక చార్జీల భారం పడుతోంది. సీటు కోసం వెళ్లక తప్పడం లేదు. నకిరేకల్ నుంచి ప్రతి అరగంటకు ఒక బస్ నడపితే తప్ప ఈప్రాంత ప్రయాణికులకు సీట్లు దొరకవు.

–నారగాని సాయి, నకిరేకల్

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



కట్టంగూర్ : మాట్లాడుతున్న ఏపీఎం సైదులు

చిట్యాల: మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పెంపొందించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన పెరటి కోళ్ల పెంపకం యూనిట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన పలు రకాల యూనిట్‌లపై మహిళలు అవగాహన పెంచుకోవాలని, ఆయా యూనిట్‌లకు సంబంధించి నిపుణుల, అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పద్మ, ఏపీఓ శ్రీలత, సీసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కట్టంగూర్ మండల ఐకేపీ ఏపీఎం సైదులు అన్నారు. బుధవారం మండలంలోని మల్లారం, ముత్యాలమ్మగూడెం, చెరువు అన్నారం గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి తెలంగాణ సంబరాల్లో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు రూ.10లక్షల ప్రమాద బీమా, లోన్ బీమా, సున్నా వడ్డీ రుణాలు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పాడి గేదెలు, పెరటి కోళ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు వెంకన్న, శంకర్, మల్లీశ్వరి తదితరులు ఉన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

తిప్పర్తి : పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాతలు అందజేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి ,ఎంఈఓ నర్సింహనాయక్, ప్రతీక్ ఫౌండేషన్‌చైర్మన్ గోనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ వేగవంతం చేయాలి

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతం చేయాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీని పరిశీలించి ఆపరేటర్లతో మాట్లాడారు. డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఆల్తాఫ్ అహ్మద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తి పన్ను నూరుశాతం వసూలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో ఆస్తి పన్ను నూరు శాతం వసూలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరుల మీద దృష్టి కేంద్రీకరించాలని, పట్టణంలో తాగునీటి ట్యాంకుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది సమయపాలన పాటించాలని,



మ్యాప్ పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వెంటనే వసూలు చేయాలని, ప్రజలను మున్సిపాలిటీ చుట్టూ తిప్పించుకోకుండా వెంటవెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రజారోగ్య శాఖ ఈఈ సత్యనారాయణ, మేనేజర్ శైలజ, తహసీల్దార్ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఉద్యోగులు, సిబ్బంది

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

నల్లగొండ రూరల్ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆర్జాలబావి, చర్లపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయవద్దన్నారు. ఇప్పటి వరకు 1,66,485 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.318.54 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు: మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కామళ్ల మధు అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో అతడి అంత్యక్రియల నిమిత్తం డీసీసీబీ చైర్మన్ కంభం శ్రీనివాస్‌రెడ్డి పంపిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ పగిళ్ల భిక్షం, ఉప సర్పంచ్ కుంభం యాదగిరిరెడ్డి, బొందు రవి, భిక్షమయ్య, రాజు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ మరణం తీరని లోటు

నల్లగొండ టౌన్: సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి ప్రసాద్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మంలో ప్రసాద్ మృతదేహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రసాద్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు



నల్లగొండ రూరల్ : కంచనపల్లి గురుకుల పాఠశాలలో కొవ్వొత్తులు వెలిగించిన విద్యార్థులు



నకిరేకల్ : కొవ్వొత్తుల ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, వేముల పుష్ప



కట్టంగూర్ : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నల్లగొండ రూరల్ : బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు ఏర్పడడంతోపాటు న్యాయపరమైన సమస్యలు వస్తాయని జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి దీప్తి అన్నారు. బుధవారం నల్లగొండ మండలంలోని కంచనపల్లిలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో బాల్య వివాహ విముక్తి భారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య దశలో వివాహాలతో తల్లికి ఆరోగ్య సమస్యలు రావడంతోపాటు పుట్టే పిల్లల్లో ఎదుగుదల ఉండదన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహాలు లేని దేశంగా మార్పు చేసేందుకు కృషి చేస్తోందన్నారు. బాలికల ఎదుగుదల కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ గణేశ్, అశ్రిత, పర్వతాలు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

నకిరేకల్ : చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం సతీమణి పుష్ప ప్రారంభించారు. కార్యక్రమంలో నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, భవాని, ఆశ్రిత సంస్థ ప్రతినిధి ఝాన్సీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు,

బాల్య వివాహాలు అరికట్టాలి

కట్టంగూర్ : బాల్య వివాహాలను అరికట్టాలని కోరుతూ బుధవారం కట్టంగూర్‌లో అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహ విముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అంగన్‌వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నర్సింగు చంద్రకళ, మేకల భిక్షవమ్మ, చింతల శోభారాణి, కక్కిరేణి సైదమ్మ, యర్కల పద్మ, మౌనిక, రేణుక, చెరుకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

నల్లగొండ : విడాకుల కేసు కోర్టు పరిధిలో ఉండగానే తన భర్త బొల్లారం భిక్షపతి మరో మహిళతో ఉంటున్నాడని.. నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా.. తనపైనే అక్రమ కేసు బనాయించిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బొల్లారం మాధవి బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. 2010లో భిక్షపతి తనను వివాహం చేసుకున్నాడని, కొద్దిరోజులకు తన భర్త, కుటుంబ సభ్యులు ఇబ్బంది పెట్టగా.. గోదావరి ఖని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టానని తెలిపారు. అయితే తనపై లేనిపోని ఆరోపణలు చేసి విడాకుల కోసం పెద్దపల్లి న్యాయస్థానంలో కేసు వేశాడని పేర్కొంది. తాను కూడా గృహ హింస చట్టంకింద, మెయింటెనెన్స్ కేసు వేశానంది. కోర్టులో కేసు ఉండగానే మరో మహిళతో కాపురం చేస్తూ ముగ్గురు పిల్లలకు తండ్రి అయ్యాడని వివరించింది. విషయం తెలుసుకుని నిలదీశానని, అయితే తన భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు తనపైనే కేసు నమోదు చేశారని పేర్కొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు

నకిరేకల్ : పట్టణంలోని మూసీ రోడ్డులో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం రాత్రి ఆలయ ప్రతినిధి బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో 1116 దీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య మహిళలు పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వీర్లపాటి నర్సింహారావు, ప్రతినిధులు, శోభ, ఝాన్సీ, పద్మ, సోమయ్య, సంతోషిని, సోమయ్య, రంగయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

కనగల్ : నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో ఈ నెల 29న జరగబోయే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కనగల్ మాజీ ఎంపీపీ కరీంపాషా, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కనగల్ పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎర్రోళ్ల సంజీవ, మాజీ ఎంపీటీసీ బోయపల్లి జానయ్య, మాజీ సర్పంచ్ కదారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివ దీక్ష మండల పూజ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

నకిరేకల్ : పట్టణంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలో శివ దీక్ష మండల పూజా మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ నేత దైద రవీందర్, డాక్టర్లు రాపోలు రఘునందన్, రాపోలు మంజుల వేర్వేరుగా హాజరై పూజలో పాల్గొన్నారు. దైద రవీందర్ మండల పూజ వేడుకలకు రూ.10,016 విరాళం అందజేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ నడికుడి ఉమారాణి వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్, శివ భక్త మండలి అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్, గురు స్వాములు సిరికొండ భిక్షం, కట్టగూరు వెంకన్నగౌడ్, కొండ వెంకన్న, ముత్యాల భిక్షం, శివ దీక్ష నిర్వహణ కమిటీ ప్రతినిధులు పాలడుగు వెంకన్న, గుడుగుంట్ల సైదులుగౌడ్, ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ పాఠశాల సిబ్బంది నిరసన



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

కేతేపల్లి : గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనాలను కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులకు కూడా ఇవ్వాలని కోరుతూ బుధవారం కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, బోధనేతర సిబ్బంది మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుణ్యమూర్తి జయసాగర్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్షణ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు బేసిక్ పే అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెనగాని శ్రీనివాసులు, సిబ్బంది సరిత, స్రవంతి, ఉమాదేవి, జోస్పిన్, అంజలి, సుస్మిత, అంజలి, శ్రీదేవి పాల్గొన్నారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శికి వినతి



వినతిపత్రం అందజేస్తున్న నర్రా ప్రవీణ్‌రెడ్డి

చిట్యాల: హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ ఎదురుగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహ శిలాఫలకంపై కవి దాశరథి కృష్ణమాచార్యులు రచించిన పద్య కవితా పంక్తులను పొందుపర్చాలని కోరుతూ తెలంగాణ తెలుగు పరిశోధక మండలి చైర్మన్, దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ నర్రా ప్రవీణ్‌రెడ్డి బుధవారం తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలచారికి వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో దాశరథి కృష్ణమాచార్యులు రచించిన 'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' 'నా తెలంగాణ తల్లి కంజాత వల్లి'అనే పద్య కవితా పంక్తులను శిలాఫలకంపై పొందుపర్చాలని కోరారు. ఆయన వెంట దాశరథి ఇందిర, వంగిపరపు గౌరీశంకర్, దాశరథి శత జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు అనంతోజు మోహనకృష్ణ, డాక్టర్ యెడవల్లి సైదులు, పల్లె సతీష్ తదితరులు ఉన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

నల్లగొండ టౌన్: మిర్యాలగూడ పట్టణంలో డిసెంబర్ 2న సీపీఎం జిల్లా మహాసభ సందర్భంగా నిర్వహించనున్న భారీ ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాషం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దండెంపల్లి సత్తయ్య, ఎండీ.సలీం, తుమ్మల పద్మ, ఊట్కూరు నారాయణరెడ్డి, అద్దంకి నర్సింహ, కోట్ల అశోక్‌రెడ్డి, గాదె నర్సింహ, పాక లింగయ్య, మధుసూదన్‌రెడ్డి, గుండాల నరేష్, నగేష్, ఇక్బాల్, సాజీద్, ఔట రవీందర్ పాల్గొన్నారు.

చండూరు (గట్టుప్పల్) : మిర్యాలగూడలో డిసెంబర్ 2,3,4 తేదీల్లో జరగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పెద్దగాని నర్సింహ, ఎండీ రబ్బాని, కర్నాటి యాదయ్య, చెన్నయ్య, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : డిసెంబర్ 2,3,4 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) 21వ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి కోరారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పూల శివ, శేఖర్, పూల గోపాల్, వెంకటయ్య, కామిశెట్టి యాదయ్య, గణేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

నల్లగొండ రూరల్ : స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ నాయకుడు పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. బుధవారం నల్లగొండ మండలంలోని దోనకల్లు గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభంజనం కొనసాగుతోందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారు ప్రసాద్, పోతెపాక సాంబయ్య, వెంకటేష్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.